

గ్రామీణ క్రీడాకారులకు ఎన్‌పీఎల్ వేదిక

క్రీడలతోనే క్రమశిక్షణ, ఐక్యత
సర్పంచ్ ఇందిరా నరసయ్య

మునగాల, అక్టోబర్ 11 (వుదయం): మునగాల మండలం నరసింహులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం ఎన్‌పీఎల్ సీజన్-3 క్రికెట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ ఇందిరా నరసయ్య పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జూలకంటి కొండారెడ్డి, మార వెంకట్‌రెడ్డి, గణేష్, సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు రామారావు, క్రీడాకారులు శివ, సురేష్, వీరబాబు, వెంకటేష్, ఎస్కే జానీ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

స్నేక్ క్యాచర్ గా సేవలందిస్తున్న ఆమేర్ సేవలను ప్రభుత్వం గుర్తించాలి

పాములు పట్టడంలో ప్రత్యేక శిక్షణ పొందిన ఆమేర్ అభినందనీయుడు.
బికొడారి వెంకటేష్‌సామాజిక కార్యకర్త.



యాదాద్రి భువనగిరి జిల్లా .అక్టోబర్ 11 (వుదయం): భువనగిరి జిల్లా కేంద్రంలోని అర్బన్ కాలనీకి చెందిన మహ్మద్ ఆమేర్, పాములను పట్టడంలో తన ప్రత్యేక ప్రతిభను చాటుతున్నారు. పాముల వల్ల ప్రమాదాలు జరగకుండా ప్రజలను కాపాడుతూ పలువురి మన్ననలు పొందుతున్నాడు. ఆమేర్ సేవలను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ కోరారు. ఆదివారం కొడారి వెంకటేష్, ఆమెర్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. మహ్మద్ ఆమేర్ గత ఆరు సంవత్సరాలుగా కనిపించిన ప్రతీ పామును పట్టుకొని, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి అందిస్తూ, ప్రజలను పాముల బారినుండి కాపాడుతూ, పాముల వల్ల ప్రమాదాలు జరగకుండా తన సేవలను అందిస్తున్న ఆమేర్ ను సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అభినందించారు. భువనగిరి పటణం మరియు పరిసర గ్రామాల్లో పాము కనిపిస్తే చాలు ఫోన్ చేయగానే ఐదు నిమిషాల్లో పాము ఉన్న ప్రదేశానికి చేరుకొని సునాయాసంగా పామును బందించి, ప్లాస్టిక్ బాటిల్ లో వేసుకొని వెళుతుంటాడు. చిన్న తనంలోనే తండ్రిని కోల్పోయిన ఆమేర్ కు అమ్మ, ఒక సోదరుడు ఉన్నాడు. ఆమేర్ స్వతహాగా ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తూనే, ఎవరైనా పాములను పట్టాలని ఫోన్ చేయగానే అక్కడికి వెళ్లి పాములను పడుతుంటాడు. పాములను చూస్తే ప్రతి ఒక్కరూ భయపడతారు. కానీ పాములను పట్టడంలో శిక్షణ పొందిన ఆమేర్ మాత్రం పాములతో ఆడుకుంటాడు, పామంటే భయపడే ప్రతి ఒక్కరికీ భయపడకండి నేను ఉన్నాను అంటూ భరోసా కల్పిస్తూ, ఆమేర్ చేస్తున్న ఉచిత సేవలను ప్రభుత్వం గుర్తించి ఆర్థికంగా ఆదుకోవాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ మీడియా ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎవరికైనా పాము కనిపిస్తే ఆమేర్ ఫోన్ నెంబర్ 9347639951 కు ఫోన్ చేసి ఆమేర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కొడారి వెంకటేష్ కోరారు.



వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

యాదాద్రి భువనగిరి జిల్లా .అక్టోబర్ 11 (వుదయం): భువనగిరి పట్టణం లోని మీనా నగర్లో వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. 28 వార్డు కౌన్సిలర్ సూదగాని సరిత గౌడ్ మరియు వీరశివాజీ యూత్ అధ్యక్షులు సూదగాని రాజు ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాలలో మున్సిపల్ చైర్మన్ శ్రీమతి తంగేళ్లపల్లి శ్రీవాణి, వైస్ చైర్మన్ శ్రీమతి పోతంశెట్టి మంజుల, కౌన్సిలర్లు బర్రె పూజత , కుక్కదూవు పద్మ, బుర్హానుద్దీన్, చల్లగురుగుల కృష్ణవేణి, నాయిని అరుణ, వివిధ పార్టీల నాయకులు తంగేళ్లపల్లి రవికుమార్, మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, కుక్కదూవు సోమయ్య, పట్టణ బీజేపీ అధ్యక్షులు రత్నపురం బలరాం, మాదాసు గోవర్ధన్, ఉత్సవాల కోశాధికారి పోత్నక్ సన్నీ, వీర శివాజీ యూత్ సభ్యులు పచ్చిమట్ల రాజు, బండారు రఘు, రంగ రంజిత్, కరిపే సురేష్ తదితరులు

భద్రాచలంలో గడువు ముగిసిన 'మినిట్ మెయిడ్ పల్పీ ఆరెంజ్' విక్రయాలు?

శీతల పానీయం తాగిన మహిళకు అస్వస్థత.. కళ్లుతిరిగి పడిపోవడంతో ఆందోళన
గుడి పరిసరాల్లోని కిరాణా దుకాణాల్లో ఆహార భద్రత తనిఖీలు చేపట్టాలి
గతంలోనూ ఇదే దుకాణంలో ఇలాంటి ఘటన జరిగిందని స్థానికుల ఆరోపణ
కంపెనీ ఇచ్చిన స్టాకునే విక్రయిస్తున్నామన్న దుకాణదారుడి సమాధానంపై అనుమానాలు





భద్రాచలం, 11/10/26 వుదయం ప్రతినిధి:

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ పరిసర ప్రాంతాల్లో గడువు ముగిసిన శీతల పానీయాల విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా ఆందోళన కలిగిస్తున్నాయి. భక్తులు, స్థానిక ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే ప్రాంతాల్లోని కిరాణా దుకాణాల్లో విక్రయించే పానీయాల నాణ్యత, వాటి తయారీ తేదీలు, గడువు తేదీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, భద్రాచలంలో నివసిస్తున్న ఒక వ్యక్తి ఈ నెల 10వ తేదీ రాత్రి ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న మణికంఠ కిరాణా దుకాణం వద్ద 'మినిట్ మెయిడ్ పల్పీ ఆరెంజ్' శీతల పానీయాన్ని కొనుగోలు చేశాడు. అనంతరం ఆ బాటిల్‌ను ఇంటికి తీసుకెళ్లి తన తల్లికి తాగేందుకు ఇచ్చాడు. ఆమె బాటిల్‌ను తెరిచి పానీయం తాగిన కొద్దిసేపటికే రుచి, వాసన లేదా నాణ్యతలో ఏదో తేడా ఉన్నట్లు అనిపించిందని కుటుంబ సభ్యులకు తెలిపినట్లు సమాచారం. ఆ తర్వాత ఆమెకు అస్వస్థత కలిగి కళ్లు తిరిగి పడిపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వెంటనే ఆమెను సమీపంలోని ఆర్ఎంపీ వైద్యుడి వద్దకు తీసుకెళ్లి చికిత్స చేయించి ఇంటికి తీసుకొచ్చినట్లు బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నట్లు సమాచారం. ఈ ఘటన అనంతరం బాటిల్‌పై ఉన్న తేదీలను పరిశీలించగా, గడువు ముగిసిన ఉత్పత్తి అయి ఉండవచ్చనే అనుమానం వ్యక్తమైందని వారు తెలిపారు. దీంతో సంబంధిత దుకాణానికి వెళ్లి ఈ విషయంపై ప్రశ్నించగా, దుకాణదారుడి నుంచి వచ్చిన సమాధానం తమను మరింత ఆశ్చర్యానికి గురిచేసిందని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కంపెనీ సరఫరాదారులు తమకు ఏ స్టాక్ ఇస్తే అదే విక్రయిస్తున్నామని, తమ వద్దకు వచ్చిన సరుకును తాము అమ్ముతున్నామని దుకాణదారుడు చెప్పినట్లు వారు పేర్కొన్నారు. అంతేకాకుండా, ఆ పానీయం తాగడం వల్ల ఎలాంటి నష్టం ఉండదన్నట్లుగా సమాధానం ఇచ్చారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అయితే, గడువు ముగిసిన పానీయాన్ని విక్రయించడం జరిగిందా? బాటిల్‌పై ముద్రించిన తేదీలను సరిగ్గా పరిశీలించకుండా స్టాక్‌ను దుకాణంలో ఉంచారా? లేక సరఫరా దశలోనే గడువు ముగిసిన ఉత్పత్తులు చేరాయా? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇదే దుకాణంలో గత సంవత్సరం కూడా ఇలాంటి సమస్య ఎదురైనట్లు స్థానికులు ఆరోపిస్తుండటం గమనార్హం. గతంలోనూ ఇలాంటి ఘటన జరిగిందని చెబుతున్నప్పటికీ, మరోసారి అదే తరహా పరిస్థితి తలెత్తిందనే ఆరోపణలు వినిపించడం ప్రజల్లో ఆందోళనకు కారణమవుతోంది. ఒకవేళ గడువు ముగిసిన పానీయాల విక్రయం నిజమైతే, ఇది కేవలం ఒక కుటుంబానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదని, ప్రజారోగ్యానికి సంబంధించిన తీవ్రమైన అంశమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా భద్రాచలం ప్రముఖ పుణ్యక్షేత్రం కావడంతో నిత్యం వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయ దర్శనానికి వస్తుంటారు. ఆలయ పరిసరాల్లోని కిరాణా దుకాణాలు, పానీయాల విక్రయ కేంద్రాల వద్ద కొనుగోలు చేసే వస్తువుల గడువు తేదీలను ప్రతి ఒక్కరూ పరిశీలించడం సాధ్యం కాకపోవచ్చు. భక్తులు విశ్వాసంతో కొనుగోలు చేసి తాగే పానీయాలు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాల్సిన బాధ్యత విక్రేతలపై ఉంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు ఇటువంటి ఉత్పత్తులు తీసుకున్నప్పుడు మరింత జాగ్రత్త అవసరం. గడువు ముగిసిన ఆహార పదార్థాలు లేదా పానీయాలు విక్రయానికి ఉంచడం జరిగితే, సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు. ఈ నేపథ్యంలో భద్రాచలం పట్టణంలోని ఫుడ్ సేఫ్టీ అధికారులు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వెంటనే స్పందించి ఆలయ పరిసర ప్రాంతాల్లోని మణికంఠ కిరాణా దుకాణంతో పాటు అన్ని కిరాణా షాపులు, కూల్‌డ్రింక్స్ విక్రయ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. దుకాణాల్లో ఉన్న శీతల పానీయాలు, ప్యాక్ చేసిన ఆహార పదార్థాల తయారీ తేదీలు, గడువు తేదీలు, బ్యాచ్ నంబర్లు, నిల్వ విధానం, కొనుగోలు బిల్లులు, సరఫరాదారుల వివరాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గడువు ముగిసిన ఉత్పత్తులు గుర్తిస్తే వాటిని విక్రయానికి దూరంగా ఉంచి, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే సంబంధిత కంపెనీ పంపిణీదారులు, హోల్‌సేల్ వ్యాపారుల నుంచి సరఫరా అవుతున్న స్టాక్‌ను కూడా పరిశీలించాలని సూచిస్తున్నారు. దుకాణదారులు కంపెనీ నుంచి వచ్చిన సరుకునే విక్రయిస్తున్నామని చెబుతున్న నేపథ్యంలో సరఫరా వ్యవస్థలో ఎక్కడ లోపం జరిగిందో అధికారులు గుర్తించాల్సిన అవసరం ఉంది. సరఫరాదారుల బాధ్యత ఎంత? రిటైల్ దుకాణదారుల బాధ్యత ఎంత? గడువు ముగిసిన ఉత్పత్తులు విక్రయానికి ఎలా చేరాయి? అనే ప్రశ్నలకు అధికారిక విచారణ ద్వారానే సమాధానాలు లభించాలి. మరోవైపు, బాధిత మహిళ అస్వస్థతకు పానీయం కారణమా అనే విషయం వైద్యపరమైన పరీక్షలు, అవసరమైన నమూనాల పరిశీలన ద్వారానే నిర్ధారించాల్సి ఉంటుంది. కాబట్టి బాటిల్‌ను, దానిపై ఉన్న లేబుల్‌ను, తయారీ మరియు గడువు తేదీల వివరాలను భద్రపరిచి, సంబంధిత అధికారులకు అందజేస్తే విచారణకు ఉపయోగపడుతుంది. ఈ ఘటనపై అధికార యంత్రాంగం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించి, ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు, పానీయాలు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. భద్రాచలం వంటి పవిత్ర పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తుల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని వారు స్పష్టం చేస్తున్నారు. లిప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడే విధంగా గడువు ముగిసిన ఉత్పత్తుల విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు నిజమని తేలితే, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.లి అలాగే పట్టణంలోని అన్ని కిరాణా దుకాణాల్లో నిరంతర తనిఖీలు నిర్వహించి, గడువు తేదీలను క్రమం తప్పకుండా పరిశీలించే విధానాన్ని అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఈ ఘటనపై విచారణ జరిపి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించడంతో పాటు భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని భద్రాచలం ప్రజలు కోరుతున్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా .అక్టోబర్ 11 (వుదయం): ఈరోజు సావర్కర్ దుర్గామాత ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ చౌరస్తా సవర్కర్ దుర్గామాత నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని ఈరోజు బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో ఉదయం 11 గంటల 30 నిమిషాలకు వేద వేద బ్రాహ్మణులు అష్టదిక్పాలకులకు నవగ్రహ మండపర ఆరాధన అమ్మవారి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా ప్రతిష్టించడం జరిగింది సావర్కా దుర్గామాత ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నాపురం శ్రీశైలం మరియు బెండ శ్రీకాంత్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి హైదరాబాద్ చౌరస్తా దుర్గామాత ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అమ్మవారి నవరాత్రులు ఎంతో అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో భువనగిరి పట్టణ ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని 20 సంవత్సరాల నుండి అమ్మవారికి హోమాలు కుంకుమార్చనలు గోపూజలు అన్నదానాలు బతుకమ్మ సంబరాలు ఎంతో అత్యంత వైభవంగా ఈ యొక్క సవర్ణ దుర్గామాత వద్ద నిర్వహించడం జరుగుతుంది అని మాట్లాడారు ఈరోజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ స్థానిక కౌన్సిలర్ బెండ లాల్రాజు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాయ దశరథ గారు పట్టణ అధ్యక్షులు బిజెపి రత్నాపురం బలరాం గారు కాలేరు లక్ష్మణరావు గారు వీర పాక నరసింహ గారు కౌన్సిలర్ జాలిగం విగ్నేష్ గారు ఉత్సవ సమితి సభ్యులు భరద్వాజ్ శ్రీనాథ్ రత్నాపురం వివేక్ కళ్యాణ్ మణికంఠ నీలకంఠ భార్గవ్ రాజ్ సందీప్ రాకేష్ శీలం శంకర్ గౌతమ్ దీపక్ సాయి అఖిల్ ఆచి తదితరులు పాల్గొన్నారు భవదీయ రత్నాపురం శ్రీశైలం వీరసవర్కర్ దుర్గామాత యూత్ అసోసియేషన్ శాశ్వత అధ్యక్షులలి

డిండి ఎత్తిపోతలకు మోక్షం.. పనుల్లో వేగం



ఏదుల నుంచి లక్ష్మణాపురం, శివన్నగూడెం రిజర్వాయర్లకు నీటి తరలింపు
గత పాలకుల నిర్లక్ష్యానికి తెరదించి రూ.1,800 కోట్లు మంజూరు చేయించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
డిండి ఎత్తిపోతల, ఏదుల రిజర్వాయర్ పనులపై తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్లతో కీలక సమీక్ష

మునుగోడు , అక్టోబర్ 11 (వుదయం):

ప్రపంచంలోనే అత్యధిక ఫ్లోరైడ్ రక్కసితో దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్న మునుగోడు నియోజకవర్గ ప్రజల తాగు, సాగునీటి అవసరాలు తీర్చే విషయంలో ఎలాంటి రాజీపడే ప్రసక్తే లేదని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి తేల్చిచెప్పారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్ల సంఘం ప్రతినిధుల బృందంతో ఆయన అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన డిండి ఎత్తిపోతల పథకం, దాని కొనసాగింపు ప్రాజెక్టులైన లక్ష్మణాపురం, శివన్నగూడెం రిజర్వాయర్లకు నీటిని తరలించే అంశంపై ఈ భేటీలో కూలంకషంగా చర్చించారు.పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా డిండి ఎత్తిపోతల పథకానికి, దానికి కొనసాగింపుగా ఉన్న మునుగోడు నియోజకవర్గంలోని లక్ష్మణాపురం, శివన్నగూడెం రిజర్వాయర్లకు నీటిని ఎక్కడి నుంచి తరలించాలనే దానిపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసింది. కానీ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని, ఏదుల రిజర్వాయర్ నుంచే నీటిని తరలించాలని పట్టుబట్టి నిర్ణయం తీసుకునేలా చేశారు. ఇందుకు సంబంధించిన పనుల నిమిత్తం ప్రభుత్వం రూ. 1,800 కోట్లను కూడా మంజూరు చేసిందని ఆయన గుర్తుచేశారు.ఏదుల రిజర్వాయర్ నుంచి నీటిని తరలించే పనులు, అలాగే మునుగోడు నియోజకవర్గంలోని లక్ష్మణాపురం, శివన్నగూడెం ప్రాజెక్టుల కింద ఉన్న హెడ్ వర్క్స్ పనులను వేగవంతం చేసే అంశంపై సమావేశంలో చర్చించారు. కేబినెట్ నిర్ణయానికి అనుగుణంగా భూసేకరణ, హెడ్ వర్క్స్ పనులతో పాటు మిగతా అన్ని ప్రక్రియలను సకాలంలో పూర్తి చేసేలా ప్రభుత్వంతో మాట్లాడతానని రిటైర్డ్ ఇంజనీర్లకు రాజ్‌గోపాల్ రెడ్డి భరోసానిచ్చారు. ఏదుల రిజర్వాయర్ నుంచి నీటి తరలింపుపై జరుగుతున్న చర్చల నేపథ్యంలో.. మునుగోడు ప్రజల తాగు, సాగునీటి హక్కుల సాధన విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ విశ్రాంత ఇంజనీర్ల సంఘం అధ్యక్షుడు మేరెడ్డి శ్యాంప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తన్నీరు వెంకటేశం, సలహాదారులు వి. వెంకటరామారావు, ఎం. సత్తిరెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే జూన్ కల్లా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాలు పూర్తిచేసి, అందుబాటులోకి తేవాలి..

ఖమ్మం, అక్టోబర్ -11

వచ్చే జూన్ కల్లా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాలు పూర్తిచేసి, అందుబాటులోకి తేవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను క్షేత్ర స్థాయిలో మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పరిశీలించారు.నిర్మాణాల్లో 4 ఆకాడమిక్ బ్లాకుల్లో ఒక బ్లాక్ స్లాబ్ లెవల్, రెండు బ్లాకులు బేస్మెంట్ స్థాయిలో ఉండగా, ఒక బ్లాక్ పనులు ఇంకనూ ప్రారంభించలేదని అన్నారు.సీనియర్ హాస్టళ్లు 9 లో, ఒక హాస్టళ్లు జి ప్లస్ 1 స్లాబ్ పూర్తవగా, 5 హాస్టళ్ల నిర్మాణాలు బేస్ మెంట్ వరకు జరిగాయని, 3 హాస్టళ్లు ఇంకా పనులు ప్రారంభం కాలేదని అన్నారు. కిచెన్, డైనింగ్ హాల్ నిర్మాణాలు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు.నిర్మాణ పనుల్లో ఎక్కడ ఆలస్యం అలసత్వం ఉండకూడదని గుత్తేదారులకు, అధికారులకు తెలిపారు. యంగ్ ఇండియా పాఠశాల పనులను మరింత వేగవంతం చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. నిర్మాణ కార్మికుల సంఖ్యను పెంచుకుని, పనులను మరింత వేగవంతం చేసి, జూన్ కల్లా పూర్తి స్థాయిలో పూర్తి చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న భవన సముదాయాలను మంత్రి పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్ లో జరుగుతున్న నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు, గౌరవం దక్కుతుందని, ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తుందని మంత్రి అన్నారు. అక్షరమే ఆయుధంగా మలుచుకొని తెలంగాణ బిడ్డలు చదువుకొని



బాగా ఎదగాలన్నారు. అక్షరం ద్వారానే అంతరాలు లేని సమాజ నిర్మాణం అవుతుందన్నారు. కుల, మత, వర్గ, ప్రాంత, ధనిక, పేద తారతమ్యాలు లేకుండా అందరూ ఒకేచోట చదువుకోవాలని లక్ష్యంతోనే ఈ పాఠశాలలను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఒకే చోట విద్యను అభ్యసిస్తే వసుదైక కుటుంబ భావన అందరిలోనూ ఏర్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, ఆర్ అండ్ ఎస్ ఈ యుగంధర్ రావు, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ వినయశీదర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి జిల్లాలో ఘనంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

యాదాద్రి భువనగిరి జిల్లా .అక్టోబర్ 11 (వుదయం):గ్రామీణ ప్రాంతాలలోని యువతను క్రీడలు ,సాంస్కృతిక రంగాలతో పాటు వృత్తి నైపుణ్యత పెంపొందించి, ప్రోత్సహించాలనే ఉద్దేశంతో వివిధ సామాజిక సేవ కార్యక్రమాలను చేపడుతున్నట్లు, వసల ఫౌండేషన్ అధినేత,విక్రమ్ సాగర్ వెల్లడించారు. ఆదివారం ,యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి సమీపంలోని జాన్సన్ నగర్ , విద్యా జ్యోతి హై స్కూల్ లో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ,క్రికెట్ క్రీడోత్సవాలను ఘనంగా ప్రారంభించారు.

5 రీజియన్స్ పరిధిలోని 32 టీముల మధ్య క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నట్ల ప్రకటించారు. నందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, అక్టోబర్ 18 న వసల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోతక్కార్ లో ఈవెంట్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు ఏ ఐ రోబోటిక్స్, సి ఏ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఐఏఎస్, ఐపీఎస్ శిక్షణ తరగతులు తోపాటు గ్రామీణ ప్రాంత యువతి యువకులకు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు సాధికారత సాధించాలనే లక్ష్యంతోనే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వసల ఫౌండేషన్ ,ఫౌండర్ చైర్మన్ అర్జున్ మదన్ ,సీఈఓ గోకుల్ రమణ ,కార్యవర్గ సభ్యులు వై రాజా, చిలువేరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కవుల కలాలకు ఘన గౌరవం..

చర్ల కవి బత్తుల వెంకటేశ్వర్లకు ఘన సన్మానం

చర్ల , అక్టోబర్ 11:(వుదయం ప్రతినిధి)

తెలంగాణ సాహితీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని కమ్మ ఫంక్షన్ హాల్‌లో శనివారం (అక్టోబర్ 10) నిర్వహించిన పుస్తకావిష్కరణ సభ సాహితీ సౌరభాలను వెదజల్లింది. తాతోలు దుర్గా చారి అధ్యక్షతన జరిగిన ఈ సభలో అంతర్రాష్ట్ర శతాధిక కవితా సంకలనం 'శ్రీశ్రీ మార్గం' పుస్తకాన్ని ఘనంగా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సాహిత్యాభిమానులు, కవులు పాల్గొని కవిత్వ ప్రాధాన్యతను, సమాజంలో సాహిత్యం పోషిస్తున్న పాత్రను చాటిచెప్పారు. కవుల సృజనాత్మకతకు గుర్తింపునిస్తూ సంకలనంలో కవితలు అందించిన కవులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చర్ల



మండలానికి చెందిన ప్రముఖ కవి బత్తుల వెంకటేశ్వర్లు ను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించడం విశేషం. గ్రామీణ ప్రాంతాల్లో సాహిత్యాన్ని సజీవంగా నిలుపుతూ, తన కవిత్వం ద్వారా భావాలను వ్యక్తీకరిస్తున్న కవికి లభించిన ఈ గౌరవం చర్ల మండల సాహితీ ప్రియుల్లో ఆనందాన్ని నింపింది. కవులను గౌరవించడం ద్వారా సాహిత్య సేవకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని వలువురు అభిప్రాయపడ్డారు.ఈ పుస్తకాన్ని తాళ్లూరి పంచాక్షరయ్య, గాదెల శివశంకర్ రావు, చింతూరు మాల్యా శ్రీ, మాగంటి సాయి సూర్య ఆవిష్కరించారు. అనంతరం పుస్తకాన్ని మండవ సుబ్బారావు సమీక్షించి, సంకలనంలోని కవితల విశిష్టతను వివరించారు.కవిత్వానికి పట్టం కడుతూ, కవుల ప్రతిభను గుర్తించి సత్కరించిన ఈ సభ సాహితీ లోకంలో ప్రత్యేకతను చాటుకుంది. 'శ్రీశ్రీ మార్గం' కవితా సంకలనం ద్వారా వివిధ ప్రాంతాల కవుల భావాలు, ఆలోచనలు ఒకే వేదికపైకి రావడం సాహిత్య రంగానికి ప్రోత్సాహకరంగా నిలిచింది.



విద్యుత్ సమస్యలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

అనంతగిరి, అక్టోబర్ 11 వుదయం విద్యుత్ సరఫరాలో అంతరాయాలు,తక్కువ వోల్టేజీ కారణంగా పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించాలని గుగులోతు శ్రీనివాస నాయక్ డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన ఒక పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ..ప్రస్తుతం పంటలు చేతికొచ్చే చివరి దశలో ఉన్నాయని, ఇలాంటి సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా 24 గంటల పాటు సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.విద్యుత్ సమస్యల కారణంగా పంటలు ఎండిపోయి ఆర్థికంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 లక్షలు చొప్పున పరిహారం చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.రైతులు ఎంతో కష్టపడి పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు విద్యుత్ సమస్యలతో దెబ్బతింటే వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యుత్ సమస్యలను పరిష్కరించడంతో పాటు, పంట నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని గుగులోతు శ్రీనివాస నాయక్ కోరారు.

అయ్యప్ప ఆలయంలో అన్నదానం



అనంతగిరి అక్టోబర్ 11 వుదయం

తెలంగాణా శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో ప్రారంభం అయిన అన్నప్రసాద వితరణ 5,వ రోజు సుమారుగా 200 మంది స్వాములు అన్నప్రసాదం స్వీకరించినారు. మహారాజపోశకులు శ్రీ బుర్రా పుల్లారెడ్డి – సుధారాణి దంపతులు, పసుమర్తి హరిప్రకాష్ – ప్రత్యుష దంపతులు, సహకారంతో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య, పోలిశెట్టి నరసింహారావు, ముస్కు మధు సూదన్, కుమ్మరి గురవయ్య, నల్లా నరేష్ రెడ్డి, ఆనంతుల ఉపేందర్, ఈదుల యాదగిరి, గరిడేపల్లి ఉపేందర్, గరిడేపల్లి రాము,అయితనబోయిన వెంకటేశ్వర్లు, తదితర భక్తులు పాల్గొన్నారు

పట్టభద్రుల ఓటుతో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలి
మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



మునగాల, అక్టోబర్ 11 (వుదయం): ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం మునగాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఓటరు నమోదు అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. నిరుద్యోగం, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, విద్యారంగ సమస్యలపై పట్టభద్రులు తమ గళాన్ని వినిపించాలని అన్నారు. అర్హులైన విద్యావంతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాలు, వార్డుల వారీగా పర్యటించి అర్హులైన పట్టభద్రులను గుర్తించాలని, ఓటరు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కోరారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి సమన్వయంతో కృషి చేయాలని, కోదాడ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ సాధించే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, మునగాల సహకార సంఘం చైర్మన్ కందిబండ సత్యనారాయణ, తాడువాయి సహకార సంఘం చైర్మన్ తో గరు సీతారాములు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుంకరి అజయ్ కుమార్, మునగాల గ్రామ శాఖ అధ్యక్షుడు ఉదం కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భక్తి పారవశ్యంలో చర్ల..

ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాల ప్రారంభం
తాలిపేరు జలాలతో అమ్మవారికి స్వాగతం



చర్ల, అక్టోబర్ 11:(వుదయం ప్రతినిధి)

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చర్ల గ్రామం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. ఆదివారం గ్రామంలోని వలు ఆలయాల వద్ద అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో కొలువైన చిన్న ఇంద్రకీలాద్రి దేవాలయాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. ఆలయ పరిసరాలు పండుగ శోభను సంతరించుకున్నాయి.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లారీ ఓనర్స్ ఆధ్వర్యంలో, మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో, గొల్లగట్ట, శివాలయం, పద్మశాలీ బజార్, పాత చర్లలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు తాలిపేరు జలాలను బిందెలతో తీసుకువచ్చి అమ్మవారికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి విగ్రహాన్ని మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ భక్తుల కోలాహలం మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి నిర్ణీత ప్రదేశంలో ప్రతిష్ఠించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

ఆధ్యాత్మిక విశిష్టతను చాటే నవరాత్రులు

దుర్గాదేవి తొమ్మిది రూపాలను తొమ్మిది రోజులపాటు పూజించే శరన్నవరాత్రులు శక్తి ఆరాధనకు ప్రతీకగా నిలుస్తాయి. దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి, ధర్మానికి ప్రతీకగా ఈ ఉత్సవాలను భక్తులు జరుపుకుంటారు. నవరాత్రుల్లో అమ్మవారిని వివిధ అలంకారాల్లో దర్శించుకోవడం, ప్రత్యేక పూజలు నిర్వహించడం, ఉపవాస దీక్షలు చేపట్టడం విశేషం. విజయదశమి రోజున అమ్మవారి విజయాన్ని స్మరించుకుంటూ పండుగను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ.ఈ సందర్భంగా చర్ల గ్రామంలో పలువురు భవానీ భక్తులు నవాహ్న దీక్షలు చేపట్టి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ఆరాధిస్తున్నారు. ఆలయాల వద్ద భక్తుల సందడి నెలకొనగా, ఆధ్యాత్మిక వాతావరణం గ్రామమంతటా వెల్లివిరిసింది. నవరాత్రి ఉత్సవాలు గ్రామ ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతోపాటు ఐక్యత, సంప్రదాయ పరిరక్షణకు వేదికగా నిలుస్తున్నాయి. ఈ తొమ్మిది రోజుల్లోనూ అమ్మ వారికి ప్రత్యేక పూజలు, అమ్మవారి అలంకరణలు, వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఉత్సవాలు కొనసాగనున్నాయి.

నవంబర్లో కల్లూరు గూడెం పామాయిల్ ఫ్యాక్టరీ సీఎం

రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం.
పామాయిల్ ఫ్యాక్టరీ నీ పరిశీలించిన మంత్రి తుమ్మల ఎమ్మెల్యే మట్టా



సత్తుపల్లి అక్టోబర్ 11 (వుదయం ప్రతినిధి)

కల్లూరు గూడెం పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణపు పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల తుమ్మల నాగేశ్వరరావు

సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్.

సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూర్ మండల పరిధిలోని కల్లూరు గూడెం పామాయిల్ ఫ్యాక్టరీ పనులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాగమయి డాక్టర్ మట్టా దయానంద్ ఆదివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల తో పాటు స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తో పాటు ఆయిల్ ఫెడ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఆయిల్ ఫెడ్ అధికారులతో సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. నవంబర్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవశీ చేయాలనే ఆలోచనతో ఉన్నామని, అందుకు అనుగుణంగా పనులు వేగవంతం చేసి ఈ నెల చివరకల్లా ఫ్యాక్టరీ నిర్మాణపు పనులు పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల , ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కీలక ఆదేశాలు జారీ చేశారు.

కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు వేంసూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి కల్లూరు గూడెం సర్పంచ్ కొప్పుల వసంత వెంకటరామిరెడ్డి సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు కుక్క పల్లి రామకృష్ణ భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాజీ జెడ్పిటిసి బొమ్మన బోయిన వెంకటేశ్వరరావు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మెగా హౌసింగ్ కాలనీ వెంచర్ ప్రారంభోత్సవం

పది రోజుల్లో ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఎలక్ట్రిక్ స్కూటీలు బహుమతి
మేనేజింగ్ పార్టనర్ మొమ్మద్ బషీరుద్దీన్
మేనేజింగ్ డైరెక్టర్ మొమ్మద్ అజీముద్దీన్



నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 11

నల్లగొండ పట్టణ కేంద్రంలో మేలా దుప్పలపల్లి రోడ్డు జీవీ గూడెం రోడ్డు వైపు శ్రీ మెగా హౌసింగ్ కాలనీ వెంచర్ ప్రారంభోత్సవం సందర్భంగా మేనేజింగ్ పార్టనర్ మొమ్మద్ బషీరుద్దీన్ మాట్లాడుతూ నల్లగొండ పట్టణము మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి అయిన తర్వాత పట్టణము అన్ని రంగంలో అభివృద్ధి చెందుతుందని నగరంలో రోడ్లు భవనాలు ఔటర్ రింగ్ రోడ్డు కూడా మంత్రి ప్రత్యేకమైన దృష్టి పెట్టి పట్టణాన్ని సుందరీకరణగా



అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతూ తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ లో ఎక్కువ అభివృద్ధి జరుగుతుందని తను మాట్లాడుతూ మేనేజింగ్ పార్టనర్ మొమ్మద్ బషీరుద్దీన్ వినియోగదారులకు ప్రత్యేక బహుమతి పథకాన్ని ప్రకటించారు. డిటీసీపీ (ణుబూ) అనుమతులతో కూడిన లే అవుట్‌లో ప్లాట్లు కొనుగోలు చేసి, వెంచర్ ప్రారంభమైన తేదీ నుంచి పది రోజులలోపు పూర్తి నగదు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఎలక్ట్రిక్ స్కూటీలను బహుమతిగా అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.మేనేజింగ్ డైరెక్టర్మొమ్మద్ అజీముద్దీన్ మాట్లాడుతూ ప్లాట్లు కొనుగోలు చేసే వారికి ఈ పథకం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేయాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నివాస స్థలాలు, సొంత ఇంటి నిర్మాణం కోసం ప్లాట్లు మరియు వివిధ విస్తీర్ణాల్లో ఇళ్లను కొనుగోలు చేయాలనుకునే వారి కోసం శ్రీమేఘ హౌసింగ్ కాలనీ పేరుతో ఈ వెంచర్‌ను ఏర్పాటు చేసినట్లు బోర్డులో పేర్కొన్నారు. ఇందులో మెయిన్‌టెనెన్స్‌కు సంబంధించిన

వివరాలు, ప్లాట్ల ధరలు, నిర్మాణ విస్తీర్ణం ఆధారంగా ఇళ్ల ధరలను తెలియజేశారు.బోర్డులోని సమాచారం ప్రకారం, నెలవారీ మెయింటెనెన్స్ ఛార్జీ రూ.10,900గా, డిపాజిట్ మరియు ఇతర వివరాలతో కూడిన మరో ఛార్జీ రూ.11,900గా పేర్కొన్నారు. అయితే ఈ రెండు ఛార్జీలకు సంబంధించిన పూర్తి నిబంధనలు బోర్డులో స్పష్టంగా కనిపించడం లేదు.ప్లాట్లు, ఇళ్ల విస్తీర్ణం మరియు ధరలుఈ హౌసింగ్ కాలనీలో 146 గజాల నుంచి 194 గజాల వరకు స్థల విస్తీర్ణంతో, 1,150 చదరపు అడుగుల నుంచి 1,300 చదరపు అడుగుల వరకు నిర్మాణ విస్తీర్ణం కలిగిన ఇళ్లను అందిస్తున్నట్లు వెస్ట్ ఫేసింగ్ ఇళ్లకు సంబంధించి, 146 గజాల స్థలంలో 1,150 చదరపు అడుగుల నిర్మాణ విస్తీర్ణం కలిగిన ఇంటి ధర రూ.37 లక్షలుగా పేర్కొన్నారు. 183 గజాల స్థలంలో 1,250 చదరపు అడుగుల నిర్మాణ విస్తీర్ణం కలిగిన ఇంటి ధర రూ.42.90 లక్షలుగా, 194 గజాల స్థలంలో 1,300 చదరపు అడుగుల నిర్మాణ విస్తీర్ణం కలిగిన ఇంటి ధర రూ.45.15 లక్షలుగా అదేవిధంగా, ఈస్ట్ ఫేసింగ్ ఇళ్లకు సంబంధించి, 146 గజాల స్థలంలో 1,150 చదరపు అడుగుల నిర్మాణ విస్తీర్ణం కలిగిన ఇంటి ధర రూ.38.40 లక్షలుగా, 183 గజాల స్థలంలో 1,250 చదరపు అడుగుల నిర్మాణ విస్తీర్ణం కలిగిన ఇంటి ధర రూ.44.75 లక్షలుగా, 194 గజాల స్థలంలో 1,300 చదరపు అడుగుల నిర్మాణ విస్తీర్ణం కలిగిన ఇంటి ధర రూ.47.10 లక్షలుగాబోర్డులో వెస్ట్ ఫేసింగ్ ప్లాట్ల ధర గజానికి రూ.10,900గా, డబుల్ కార్నర్ ప్లాట్లు, తూర్పు మరియు ఉత్తరం వైపు ఉన్న ప్లాట్ల ధర గజానికి రూ.11,900గా పేర్కొన్నట్లు కనిపిస్తోంది. సైట్ ప్రారంభమైన తేదీ నుంచి 10 రోజుల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఎలక్ట్రికల్ సౌకర్యం ఉచితంగా సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 9885571786ప్లాట్లు, ఇళ్ల ధరలు, రిజిస్ట్రేషన్ మరియు ఇతర నిబంధనల వివరాల కోసం బోర్డులో ఇచ్చిన సూచనలు కస్టమర్లకు పూర్తిగా వివరించారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రియల్ ఎస్టేట్ ఏజెంట్లు సిబ్బంది కస్టమర్లు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చొరవతో 12 నుంచి సాగర్ నీటి విడుదల

రబీ సాగుకు రైతులకు ఊరట.. ఆయకట్టు రైతుల్లో హర్షం



అనంతగిరి అక్టోబర్ 11 వుదయం

నాగార్జునసాగర్ ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి చొరవ తీసుకోవడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఈ నెల 12వ తేదీ నుంచి నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయనున్నట్లు సమాచారం దీంతో రైతులకు ఊరట లభించనుంది.రైతుల సంక్షేమమే లక్ష్యంగా సాగునీటి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చొరవ చూపుతున్నట్లు తెలుస్తోంది.ఆయకట్టు పరిధిలోని రైతులకు సకాలంలో నీరు అందించాలనే ఉద్దేశంతో నీటి విడుదలకు సంబంధించిన చర్యలు ముందుకు సాగుతున్నాయి.సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతాంగానికి ఈ పరిణామం ఆశాజనకంగా మారింది.వ్యవసాయానికి సాగునీరు ఎంతో కీలకం. సరైన సమయంలో నీరు అందితే పంటల సాగుకు అవసరమైన తోడ్పాటు లభించడంతో పాటు రైతులకు పెట్టుబడుల భారం తగ్గే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల నిర్ణయం ఆయకట్టు రైతుల్లో ఆనందాన్ని నింపుతోంది.



పాక్స్ కాన్ కంపెనీలో యువతకు ఉద్యోగ అవకాశాలు

రాబోయే మూడేళ్లలో 33 వేల మందికి ఉద్యోగాలు – సూర్యాపేట యువత సద్వినియోగం చేసుకోవాలి: మున్సిపల్ చైర్ పర్సన్ నివేదిత

సూర్యాపేట, అక్టోబర్ 11వుదయం ప్రతినిధిపాక్స్ కాన్ కంపెనీ ఆధ్వర్యంలో హైదరాబాద్ సమీపంలోని కొంగరకలాన్ లో పెద్ద ఎత్తున ఇయర్ బడ్స్ తయారీ రంగంలో ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని, ఈ ఉద్యోగాలలో సూర్యాపేట యువత ఉపాధి పొందాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మి అన్నారు.

ఆదివారం స్థానిక పబ్లిక్ క్లబ్ లో పాక్స్ కాన్ కంపెనీ ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కంపెనీ హెచ్ఆర్ హెడ్ నిక్ మాట్లాడుతూ, తాము రాబోయే మూడు సంవత్సరాలలో 33,000 మందికి ఉద్యోగాలు కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. తమ వద్ద ఉద్యోగంలో చేరిన వారికి హాస్టల్ వసతి, భోజన సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు. పదవ తరగతి నుండి డిగ్రీ వరకు చదివిన వారిలో టాలెంట్ ఉన్న వారికి తాము శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇస్తామని తెలిపారు. త్వరలోనే సూర్యాపేటలో మరొకసారి జాబ్ మేళా నిర్వహిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో పాక్స్ కాన్ హెచ్ఆర్ మేనేజర్ వీరా, మహేష్, ఎల్ ఎన్ కంపెనీ చైర్మన్ విక్రం, ఎండీ బండి సురేందర్ నాయుడు, కౌశిక్, పెద్దిరెడ్డి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

జయ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

సాంస్కృతిక నృత్యాలతో అలరించిన విద్యార్థినులు – బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి ప్రతీక: స్కూల్ డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి



సూర్యాపేట, అక్టోబర్ 11వుదయం ప్రతినిధి

సూర్యాపేట పట్టణంలోని నెహ్రూ నగర్ లో గల జయ స్కూల్ నందు బతుకమ్మ పండుగ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మల చుట్టూ సంప్రదాయ నృత్యాలు, డ్యాన్సులు వేసి అలరించారు.కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. పాఠశాల విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొనాలని సూచించారు. సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని, ఉపాధ్యాయులు బోధించే అంశాల పట్ల శ్రద్ధగా విని పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించాలని విద్యార్థులకు హితవు పలికారు.కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

బాలా త్రిపురసుందరీ దేవి అలంకారంలో అమ్మవారు



అనంతగిరి అక్టోబర్ 11 వుదయం మండల పరిధిలోని వసంతాపురంలోదసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో మొదటి రోజు అమ్మవారు శ్రీ బాలా త్రిపురసుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. గ్రామ సర్పంచ్ భూక్యా శైలజ నాగరాజు పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా పురోహితుడు అమ్మవారి ప్రాధాన్యతను వివరించారుబాలాదేవి బాలల రూపం కాబట్టి 2 నుండి 10 సంవత్సరాల లోపు వయసున్న చిన్న పిల్లలను అమ్మవారి స్వరూపంగా భావించి పూజించి, వారికి కొత్త బట్టలు, గాజులు, పండ్లు బహుమతిగా ఇస్తారని.నవరాత్రుల్లో మొదటి రోజు అమ్మవారిని పూజించడం వల్ల విద్య, బుద్ధి బలం, వివేకం, విజయం లభిస్తాయని అనారోగ్య సమస్యలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం.

బీజేపీ లేబర్ సెల్ మండల కన్వీనర్‌గా సుధాకర్ గౌడ్





యాదాద్రి భువనగిరి జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 11యాదాద్రి భువనగిరి జిల్లారామన్నపేట మండలం బీజేపీ లేబర్ సెల్ (కార్మిక విభాగం) రామన్నపేట మండల కన్వీనర్‌గా కూనూరు సుధాకర్ గౌడ్, మండల కో–కన్వీనర్‌గా దుబ్బాక గ్రామానికి చెందిన కాండూరి నరేశ్ నియమితులయ్యారు. రాష్ట్ర కన్వీనర్ అంది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆదివారం నల్లగొండ జిల్లా లేబర్ సెల్ కన్వీనర్ ఐతరాజు సిద్ధు, కో–కన్వీనర్ అనుమోజు రామాచారి వారికి నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతోపాటు వారి హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర కన్వీనర్ అంది శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ ఐతరాజు సిద్ధు, కో–కన్వీనర్ అనుమోజు రామాచారికి కృతజ్ఞతలు తెలిపారు



ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

బాల త్రిపుర సుందరి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

వేములపల్లి, అక్టోబర్ 11(వుదయం)

వేములపల్లి మండలం లక్ష్మీదేవి గూడెం గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఉత్సవాల తొలిరోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేద పండితులు సూర్యకుమార్ శర్మ ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణల మధ్య పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి.

నవరాత్రి ఉత్సవాల ప్రారంభంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. బాల త్రిపుర సుందరి దేవిని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని భక్తులు ప్రార్థించారు.దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని రోజుకో రూపంలో అలంకరించి పూజించడం సంప్రదాయంగా వస్తోంది. ఇందులో భాగంగా తొలిరోజు బాల త్రిపుర సుందరి రూపంలో అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు. గ్రామంలో నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కావడంతో భక్తుల్లో ఉత్సాహం నెలకొంది. రానున్న రోజుల్లోనూ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి అధిక ప్రవేశాలు రావాలి

బీఆర్ఏఓయూ ప్రవేశాలకు ఈ నెల 13 వరకు గడువు

గడువు పొడిగింపు ఉండదు.. నోడల్ అధికారి ధర్మ నాయక్

నల్లగొండ జిల్లా వుదయం ప్రతినిధి

అక్టోబరు 11



నల్గొండ పట్టణ కేంద్రంలోడాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ, పీజీ కోర్సుల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ఈ విద్యా సంవత్సరం అత్యధిక ప్రవేశాలు నమోదయ్యేలా కృషి చేయాలని యూనివర్సిటీ ఎడ్యుకేషన్ ఎక్స్‌టెన్షన్ సెంటర్ నోడల్ అధికారి డాక్టర్ బి. ధర్మ నాయక్ సూచించారు. 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 13వ తేదీతో గడువు ముగియనుందని, గడువు పొడిగింపు ఉండదని స్పష్టం చేశారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నల్లగొండ ప్రాంతీయ సమన్వయ కేంద్రంలో ఆదివారం అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లు, కౌన్సిలర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం విలేకరుల సమావేశంలో యూనివర్సిటీ కోర్సులు, ప్రవేశాల వివరాలను వెల్లడించారు.ఉద్యోగాలు చేస్తూనే ఉన్నత విద్యఉన్నత విద్యను అందరికీ చేరువ చేయడంతోపాటు విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యాలను పెంపొందించి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే లక్ష్యంతో యూనివర్సిటీ పలు కోర్సులను అందిస్తోందని ధర్మ నాయక్ తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ, ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ, బీఎల్ఐఎస్సీ, ఎంఎల్ఐఎస్సీతోపాటు వివిధ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చని వివరించారు.ఉద్యోగాలు చేస్తున్నవారు, కుటుంబ బాధ్యతల కారణంగా సంప్రదాయ కళాశాలల్లో చదువుకోలేకపోతున్నవారు, గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ విధానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. తమకు అనుకూలమైన సమయంలో విద్యాభ్యాసాన్ని కొనసాగించే అవకాశం ఈ విధానంలో ఉంటుందని పేర్కొన్నారు.కొత్తగా పీజీ కోర్సులుమారుతున్న పరిస్థితులు, ఉద్యోగ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఈ విద్యా సంవత్సరం నుంచి వలు నూతన పీజీ కోర్సులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఎంఏ ఎడ్యుకేషన్, ఎంఏ ఎడ్యుకేషన్ (స్కూల్ అడ్మినిస్ట్రేషన్), మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ (ఎంఎస్‌డబ్ల్యూ), ఎమ్మెస్సీ జాగ్రఫీ, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్, డేటా సైన్స్ కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశం ఉందన్నారు. విద్యార్థులు తమ అర్హతలకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకోవాలని సూచించారు.విద్యార్థుల సౌలభ్యం కోసం ఎంపిక చేసిన డిగ్రీ, పీజీ కోర్సులను ఆన్‌లైన్ విధానంలోనూ అందిస్తున్నట్లు చెప్పారు. బీకాం తెలుగు, ఇంగ్లిష్ మాధ్యమాలతోపాటు ఎంఏ తెలుగు, ఎంకామ్, ఎంబీఏ తదితర కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చని వివరించారు.సమష్టి కృషితో ప్రవేశాల పెంపుఅర్హులైన విద్యార్థులు యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్ ఎఎఒ.ఎతిఒశీబశీఅశ్రీఅఅవ.అఅ ద్వారా ఈ నెల 13వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ధర్మ నాయక్ సూచించారు. దరఖాస్తు ప్రక్రియ పూర్తయిన అనంతరం ఎంపిక చేసుకున్న అధ్యయన కేంద్రాన్ని సంప్రదించి తదుపరి వివరాలు తెలుసుకోవాలన్నారు. ప్రవేశ గడువు ముగియడానికి కొద్ది రోజులే మిగిలి ఉన్నందున అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లు, కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేసి అర్హులైన విద్యార్థులకు సమాచారం అందించాలని కోరారు.

ఈ సమావేశంలో నల్లగొండ ప్రాంతీయ సమన్వయ కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్, మహిళా డిగ్రీ కళాశాల అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ భూక్యా వీరన్న, కౌన్సిలర్లు పాల్గొన్నారు



తెలంగాణ సంస్కృతికి చిహ్నం బతుకమ్మ పండుగ

మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు

మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి

ధర్మపురి,అక్టోబర్11(వుదయం ప్రతినిధి):



తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు బతుకమ్మ చిహ్నం గా నిలుస్తుందని మున్సిపల్ చైర్మన్ వేముల. నాగలక్ష్మి అన్నారు.ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ నాగల క్ష్మి, మహిళలు కలిసి తెలంగాణ ప్రత్యేకతను ప్రతిబింబించే పూల పండుగలో ఉత్సాహంగా తీరొ క్క పూలతో బతుకమ్మ పేర్చి ఆట,పాటలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడు తూ ప్రకృతి ఆరాధించే బతుకమ్మ పండుగ స్త్రీల ఆరాధన పండుగగా, ప్రకృతి సంపదను కాపాడే పండుగగా,తెలంగాణ సాంస్కృతికి చిహ్నంగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు,మేనేజర్ గంగాధర్, సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్,కౌన్సి లర్లు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలుముల.లక్ష్మణ్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురిలో వైభవంగా వాసవి మాత ఆలయంలో దేవీ నవరా త్రి ఉత్సవాలు

కన్నులపండువగా అమ్మవారి ఉత్సవ విగ్రహ శోభాయాత్ర

ప్రత్యేక పూజలతో ప్రారంభమైన శరన్నవరాత్రులు





ధర్మపురి,అక్టోబర్ 11(వుద యం ప్రతినిధి):ధర్మపురి పట్టణంలోని ఆర్య వైశ్య నిత్య అన్నదాన సత్రంలో కొలువైన శ్రీ వాసవి కన్యకా పర మేశ్వరి అమ్మవారి ఆల యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యా యి.ఆర్యవైశ్య సంఘం నిత్యాన్న దాన సత్రం మహిళా మండలి ఆధ్వర్యంలో ఆదివారం ఉత్సవాల తొలి రోజు ఆధ్యా త్మిక శోభ సంతరించుకుంది.ఉత్సవా ల్లో భాగంగా ఉదయం పట్టణ ఆర్యవై శ్య సంఘ అధ్యక్షుడు పిన్న శ్రీనివాస్ నివాసంలో అమ్మవారి ఉత్సవ విగ్రహా నికి ప్రత్యేక పూజలు నిర్వహించా రు.అనంతరం మంగళ వాయి ద్యాలు, మేళతాళాల నడుమ నంది చౌరస్తా మీదుగా ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం వరకు అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఘనంగా ఊరేగింపుగా తీసుకు వచ్చారు.దారి పొడవునా భక్తు లు అమ్మవారికి నీరాజనాలు పలికా రు.ఆలయానికి చేరుకున్నాక అర్చకులు బొజ్జ సంపత్ కుమార్,సతీష్,శంకర్ ఆధ్వర్యం లో వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.గణపతి పూజ,గౌరీ పూజ,నవగ్రహ స్థాపన, పుణ్యాహ వాచనం,చండీ పారాయణం భక్తిశ్రద్ధ లతో నిర్వహించారు.అనంతరం అమ్మ వారికి మంత్రపుష్పం,మహామంగళ హారతి సమర్పించి భక్తులకు తీర్థప్రసా దాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సుమారు 200 మందికి పైగా ఆర్యవైశ్య సోదర సోదరీమణులు పాల్గొని అమ్మ వారిని దర్శించుకుని తరించారు.ఈ వేడుకల్లో పట్టణ ఆర్య వైశ్య సంఘ అధ్యక్షుడు పిన్న శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గునిశెట్టి రవీందర్,కోశా ధికారి కొండ రవీందర్,మండల ఆర్య వైశ్య సంఘ అధ్యక్షుడు సాయి ని శ్రీనివాస్,మండల కోశాధికారి గునిశెట్టి అంజన్న,ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం అధ్యక్షు డు సాయిని సత్యనారా యణ, ప్రధాన కార్యదర్శి రేణిగుంట లచ్చన్న,కోశాధికారి జక్కు దేవేం దర్,మహిళా సంఘం అధ్యక్షు రాలు గందే పద్మ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రేణిగుంట లక్ష్మి, కోశాధికారి కొండ భవాని, సంఘ నాయకులు రంగ హరి నాథ్, కొండ వినయ్ కుమార్, పప్పుల శ్రీనివాస్, చెట్ల మహేష్, కూరగాయల సంతోష్, చౌదరపు సతీష్,గునిశెట్టి శ్రీనివాస్, మహి ళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల క్రమశిక్షణకు సరైన మార్గం.



యాదాద్రి భువనగిరి జిల్లా. వుదయం ప్రతినిధి.

11 అక్టోబర్ 2026.మార్షల్ ఆర్ట్స్ అనేది విద్యార్థులకు క్రమశిక్షణ ఏకాగ్రతకు సరైన మార్గమని భువనగిరి పట్టణ ఎస్సై లక్ష్మీ నరసింహ తెలియజేశారు.తే: 1/10/2016 ఆదివారం రోజున భువనగిరి శ్రీవాణీ విద్యాలయం ఆవరణలో టైగర్ కుంగ్ ఫూ కరాటే అకాడమీ జిల్లా స్థాయి బెల్ట్ టెస్ట్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎగ్జామినర్ గా రాష్ట్ర కార్య దర్శి మాస్టర్ వీ.శ్రీనివాస్ గారు విచ్చేసి పర్యవేక్షించారు.

ఈ పోటీలకు జిల్లాలోని వివిధ మండలాల నుండి 120 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరైనారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా భువనగిరి పట్టణ ా× లక్ష్మీ నరసింహగారు,మున్సిపల్ కౌన్సిలర్ లు నాకేటి నాగేష్, జెర్రిపోతుల స్వర్ణలత, జ×ఖ జిల్లా కార్య దర్శి కల్లూరి మల్లేశం,ాఖీ× జిల్లా కార్య దర్శి లావుద్య రాజులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో అన్ని వయస్సుల వారికి ఆరోగ్యం మరియూ శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఏకాగ్రత, సమయ పాలన అన్నీ కూడా ఈ యొక్క మార్షల్ ఆర్ట్స్ ద్వారా నే సాధ్యమవుతాయి. ముఖ్యంగా బాలికలు, మహిళలు, తప్పని సరిగా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. ఇందులో వె విధ్యార్థులు చేసిన సాహస కృత్యాలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గం చీఫ్ ఇన్స్ట్రక్టర్ మాస్టర్ ఎర్ర మహేశ్, ఎరుకల రాజు శేఖర్, దొడ్డి శ్రీను , జటంగి సందీప్, సిలోజు శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నవదుర్గ శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం

తొలి రోజు శైలపుత్రి గా అమ్మ వారి దర్శనం



ధర్మపురి,అక్టోబర్ 11(వు దయం ప్రతినిధి):ధర్మపురి పట్టణంలోని న్యూ టీటీడీ కళ్యాణ మండపంలో నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో 13వ శరన్నవరాత్రో త్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.అమ్మవారి ఆగమనం సందర్భంగా నిర్వహించిన శోభాయాత్ర పురవీ ధుల్లో వైభవంగా సాగింది. మొదటి రోజు అమ్మవారు శైలపుత్రి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.వేద పండితు లు కాసర్ల వంశీ కృష్ణ శర్మ, నారం భట్ల ప్రశాంత్ శర్మ, కసోజ్జుల బాలకృష్ణ శర్మల ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారి కి చతుషష్టి పూజ, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం విశేష పూజ,నీరాజనం, మంత్ర పుష్పం,నామ సంకీర్తన,దేవిభాగ వత పురాణ ప్రవచనంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తు లు,పుర ప్రజలు,భవాని దీక్షా పరులు పాల్గొన్నారు.

ధర్మపురిలో ఘనంగా దసరా నవరాత్రోత్సవాలు ప్రారంభం

వైభవంగా అమ్మవారికి కలశస్థాపన,పూజా కార్య క్రమాలు

శైలపుత్రి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన జగన్మాత





ధర్మపురి,అక్టోబర్ 11(వుదయం ప్రతినిధి):ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో ఆదివారం దసరానవరా త్రోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.ప్రధాన ఆలయంతో పాటు అనుబంధాలయాల్లో కలశస్థా పనలు,విశేష పూజలు,దీపారా ధనలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.అనుబం ధ దేవాలయ మైన శ్రీరామలింగేశ్వర స్వా మి వారి ఆలయంలో దసరా నవరా త్రి ఉత్సవాలను అత్యంత వైభ వంగా ప్రారంభించారు.

ఉదయం నుండి వేద పండితులు,ఋత్విక్కుల ఆధ్వర్యం లో మహా సంక ల్పం,స్వస్తి పుణ్యాహవ చనం,ఋత్విక్ వర్ణం,అఖండ దీప స్థా పన,నవగ్రహ,వాస్తు, క్షేత్రపాలక, యో గిని,అంకురారోహణ మాతృక, సర్వ తోభద్ర మండల పూజలతో ప్రధాన కలశ స్థాపన లు ఘనంగా జరిగాయి. ఈ వేడు కల్లో సప్తశతీ పారాయణం,అమ్మ వారికి చతుష్షష్టి పూజ,శ్రీచక్ర మునకు కుంకుమార్చన,హారతి, మంత్రపుష్పం,తీర్థప్రసాద వితర ణ నిర్వహిం చారు.ఐదుగురు ఋత్వి కులచే చండీపారాయణం,దేవీభాగ వత పారాయణం, కన్యా,సుహాసిని పూజలు భక్తి పూర్వకంగా సాగాయి. తొలిరోజు అమ్మవారు శైలపుత్రి గా ఎరుపు రంగు చీరలో మల్లెపువ్వులు, బిల్వపత్రి దండలతో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం సాయం త్రం శ్రీ రామలింగేశ్వరస్వామి ఆల యంలో అమ్మవారికి షోడశోపచార పూజతో హారతి,మంత్రపుష్పం,తీర్థప్ర సాద వితరణ గావించారు.

ఈ కార్య క్రమంలో మంత్రి అడ్లూరి.లక్ష్మణ్ కుమార్,దేవ స్థాన కార్య నిర్వహణా ధికారి సంకటాల.శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మీరాజేష్, వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ,ఓంకార్ శర్మ,ఋత్వికులు తాడూరి బలరాంశర్మ,అల్వా ల్.కృష్ణ శర్మ,భరత్ శర్మ,ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, సూపరిం టెండెంట్ ఎ.శ్రీనివాస్,సీనియర్ అసిస్టెంట్ వి.తిరుపతి,మున్సిపల్ కౌన్సి లర్స్,అర్చకులు నేరెళ్ల విజయ్, సముద్రాల వంశీ,చక్రపాణి కిరణ్ కు మార్,అభిషేక పురోహితులు బొజ్జ రాజ్‌గోపాల్ శర్మ,ఋత్వికు లు,పాలెపు సందీప్ శర్మ,భక్తు లు,గ్రామస్థులు పాల్గొన్నారు. సాయంత్రం శ్రీ యోగ,ఉగ్ర నృసిం హ స్వామి వారి ఊరేగింపు సేవ అశ్వవాహనం పై పురవీధులలో నిర్వహించి తిరిగి దేవాలయ మునకు చేరుకున్నారు.

నవంబర్ 14 నుంచి 30వ నెహ్రూ కప్ అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు

30వ టోర్నమెంట్‌ను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకుల ఏర్పాట్లు

విజేత జట్టుకు రూ.60 వేలు, రన్నరప్ జట్టుకు రూ.40 వేలు నగదు బహుమతులు



భద్రాచలం, 11/10/26 వుదయం ప్రతినిధి:భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ప్రతి ఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నెహ్రూ కప్ అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు ఈ ఏడాది నవంబర్ 14వ తేదీ నుంచి నవంబర్ 22వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, వాతాడి దుర్గా అశోక్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం భద్రాచలంలో నిర్వహించిన సమావేశంలో ఈ ఏడాది టోర్నమెంట్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను వెల్లడించారు. క్రికెట్ క్రీడకు భద్రాచలంలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన నెహ్రూ కప్ పోటీలు మూడు దశాబ్దాలుగా క్రీడాభిమానులను అలరిస్తూ, యువ క్రీడాకారులకు తమ ప్రతిభను చాటుకునేందుకు మంచి వేదికగా నిలుస్తున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. 1994లో ప్రారంభమైన నెహ్రూ కప్ క్రికెట్ పోటీలను ఈ ఏడాది 30వసారి నిర్వహిస్తున్నామని, ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని టోర్నమెంట్‌ను మరింత ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి సంవత్సరం వివిధ ప్రాంతాల నుంచి క్రికెట్ జట్లు ఈ పోటీల్లో పాల్గొంటూ క్రీడా స్ఫూర్తిని చాటుతున్నాయని, ఈ ఏడాది కూడా అధిక సంఖ్యలో జట్లు పాల్గొనేలా నిర్వాహకులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచే జట్టుకు రూ.60,000 నగదు బహుమతితో పాటు ట్రోఫీని అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రన్నరప్‌గా నిలిచే జట్టుకు రూ.40,000 నగదు బహుమతితో పాటు ట్రోఫీని అందజేయనున్నట్లు వెల్లడించారు. జట్ల సమష్టి కృషిని ప్రోత్సహించడంతో పాటు వ్యక్తిగతంగా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గుర్తించి ప్రత్యేక అవార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. బ్యాటింగ్, బౌలింగ్ తదితర విభాగాల్లో ప్రతిభ చూపే క్రీడాకారులకు తగిన గుర్తింపు లభించేలా వ్యక్తిగత పురస్కారాలు అందించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి ఆసక్తి కలిగిన క్రికెట్ జట్లు అక్టోబర్ 31వ తేదీలోగా తమ ఎంట్రీలను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. జట్ల ఎంట్రీలు, ఇతర వివరాల కోసం నెహ్రూ కప్ కన్వీనర్ ఎస్.కే. సలీంను సంప్రదించాలని కోరారు. ఎంట్రీలను క్రికెట్ మైదానం ఎదురుగా, భద్రాచలంలో ఉన్న కన్వీనర్ వద్ద సమర్పించవచ్చని, మరిన్ని వివరాలకు 9440101108 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. 30వ టోర్నమెంట్ కావడంతో ఈసారి పోటీలను ప్రత్యేకంగా నిర్వహించేందుకు క్రీడాభిమానులు, క్రికెట్ ప్రేమికులు, స్థానిక ప్రజల సహకారంతో విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు భద్రాచలం పట్టణానికి క్రీడా రంగంలో ప్రత్యేక గుర్తింపును తీసుకురావడంతో పాటు వివిధ ప్రాంతాల క్రీడాకారుల మధ్య స్నేహభావం, క్రమశిక్షణ, జట్టుగా ఆడే నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలను ప్రదర్శించాలని వారు పిలుపునిచ్చారు. ఈ టోర్నమెంట్ నిర్వహణ కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. టోర్నమెంట్ గౌరవ చైర్మన్‌గా పాకాల దుర్గాప్రసాద్, గౌరవ అధ్యక్షులుగా ఎస్.కే. అజీమ్, గౌరవ సలహాదారులుగా ఉడతా రమేష్ వ్యవహరించనున్నారు. టోర్నమెంట్ కార్యనిర్వాహక అధ్యక్షులుగా అట్లూరి శ్రీధర్, కన్వీనర్‌గా ఎస్.కే. సలీం, కార్యదర్శిగా ఎం. నాగార్జున, కోశాధికారిగా కుంచాల సదానందం (సిద్దు) బాధ్యతలు నిర్వహించనున్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా గుమ్ములూరి శ్రీనివాసరావు, బాలమురళీకృష్ణ, సహాయ కార్యదర్శులుగా పూనెం ప్రదీప్ కుమార్, ఆనంద్ పాల్, కుప్పాల తేజ వ్యవహరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కమిటీ సభ్యుల సమన్వయంతో టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. నవంబర్ 14 నుంచి ప్రారంభమయ్యే ఈ క్రికెట్ పోటీలను తిలకించేందుకు భద్రాచలం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల క్రీడా ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటున్న నెహ్రూ కప్ 30వ టోర్నమెంట్‌ను విజయవంతం చేయడానికి క్రీడాకారులు, జట్టు నిర్వాహకులు, క్రీడాభిమానులు సహకరించాలని తోటమల్ల బాలయోగి, వాతాడి దుర్గా అశోక్ కోరారు.